భారత అత్యున్నత న్యాయస్థానం

సివిల్ అప్పీలేట్ జురిస్ డిక్షన్

<u>సివిల్ అప్పీల్ నెం. 2052/2023</u>

హర్యానా స్టేట్ ఇండస్ట్రీయల్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

(హెచ్ఎస్ఐఐడిసి) మరియు ఇతరులు

..... అప్పీలుదారులు

మరియు

హనీవెల్ ఇంటర్నేషనల్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ .....

ప్రతివాది

సివిల్ అప్పీల్ నెం. 2126 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2108 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2111 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2097 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2135-2136 / 2023

(ఎస్ఎల్పి (సివిల్) నెం.లు. 6260-6261/2023 @ డైరీ నెం. 26393/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2142 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6282/2023 @ డైరీ నెం. 29328/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2139 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం.6278/2023 @ డైరీ నెం. 29500/2017 నుండి నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2140 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6279/2023 @ డైరీ నెం. 29503/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2144 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం.6285/2023 @ డైరీ నెం. 31241/2017 నుండి నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2146 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6289/2023 @ డైరీ నెం. 31266/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2145 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6287/2023 @ డైరీ నెం. 31272/2017 నుండి నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2152 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6301/2023 @ డైరీ నెం. 21383/2019 నుండి ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2129 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2128 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2130 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2131 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2153 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6302/2023 @ డైరీ నెం. 29459/2019 నుండి ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2127 / 2023, సివిల్ అప్పీల్ నెం. 2155 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6304/2023 @ డైరీ నెం. 30171/2019 నుండి ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2156 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6305/2023 @ డైరీ నెం. 30697/2019 నుండి ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2154/2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6303/2023 @ డైరీ నెం. 31327/2019)

సివిల్ అప్పీల్ నెం. 2151 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6298/2023 @ డైరీ నెం. 33156/2019 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2133 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2134 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2132 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2062 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2063 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2071 / 2023

సివిల్ అప్పీల్ నెం.2084 / 2023, సివిల్ అప్పీల్ నెం. 2085 / 2023,

సివిల్ అప్పీల్ నెం. 2086 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2090/ 2023, సివిల్ అప్పీల్ నెం. 2088 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2098-2105 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2137/2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6265/2023 @ డైరీ నెం. 22444/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2150 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6293/2023 @ డైరీ నెం. 28982/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2138 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం.6276/2023 @ డైరీ నెం. 29502/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2143 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6284/2023 @ డైరీ నెం. 30833 / 2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2119/2023, సివిల్ అప్పీల్ నెం. 2148 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6291/2023 @ డైరీ నెం. 31247/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2147/2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6290/2023 @ డైరీ నెం. 31257/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2118 / 2023, సివిల్ అప్పీల్ నెం.2141 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6280/2023 @ డైరీ నెం. 33385/2017 నుండి

ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2124 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2122 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2114-2117 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2113 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2123 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2121 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2125 / 2023

సివిల్ అప్పీల్ నెం.2157/2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం. 6306/2023 @ డైరీ No.10677/2018 నుండి ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం. 2056 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2059 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2058 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2068 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2073 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2078 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2079 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2065 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2067 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2072 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2077 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2082 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2053 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2055 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2064 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2070 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2057 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2083 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2106 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2094 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2095 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2089 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2092 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2093 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2087 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2091 / 2023

సివిల్ అప్పీల్ నెం.2109 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2110 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2112 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2120 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2149 / 2023

(ఎస్ఎల్ పి (సివిల్) నెం.6292/2023 @ డైరీ నెం. 31499/2017 నుండి ఉత్పన్నమైనది)

సివిల్ అప్పీల్ నెం.2054/2023

సివిల్ అప్పీల్ నెం. 2060 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2074 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2061 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2080 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2081 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2066 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2075 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2076 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2096 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2069 / 2023

సివిల్ అప్పీల్ నెం. 2107 / 2023

తీర్పు

ఎం. ఆర్. షా, న్యాయమూర్తి

1. సి.డబ్ల్యు.పి.నెం.4015/2006 మరియు ఇతర అనుబంధ రిట్ పిటిషన్లలో ప్రశ్నార్థకమయిన భూసేకరణ / భూసేకరణ ప్రక్రియ, భూసేకరణ, పునరావాసము మరియు పునరుపాధికల్పనలో న్యాయమయిన పరిహారము మరియు పారదర్శకత చట్టము, 2013 (ఇకపై దీనిని 'చట్టము 2013' అని పిలుస్తారు) లోని సెక్షన్ 24(2) ప్రకారం, చెల్లదని ప్రకటిస్తూ, హైకోర్టు వెలువరించిన ఆక్షేపిత తీర్పులు మరియు ఉత్తర్వులతో ఏకీభవించని మరియు సంతృప్తి చెందని హర్యానా స్టేట్ ఇండస్ట్రియల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (సంక్షిప్తంగా, 'హెచ్ఎస్ఐఐడిసి') మరియు హర్యానా రాష్ట్రం, ప్రస్తుత అప్పీళ్ళను దాఖలు చేసినాయి. కొన్ని అప్పీళ్లలో, 2013 చట్టములోని సెక్షన్ 24(2) క్రింద, సంబంధిత భూములకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ రద్దు అయినట్లుగా పరిగణించబడుతుందని ప్రకటిస్తూ హైకోర్టు వెలువరించిన సంబంధిత తీర్పు (లు) మరియు ఉత్తర్వు (ల) ను సవాలు చేయడమైనది.

2. మొత్తంగా ప్రస్తుత అప్పీళ్ళ సమూహాన్ని రెండు వర్గాలుగా విభజించవచ్చని గమనించాలి. అవిః (1) మొదటి రకం అప్పీళ్ళలో, సివిల్ రిట్ పిటిషన్ నెం. 4015/2016 మరియు ఇతర

అనుబంధ రిట్ పిటిషన్లలోని అసలు రిట్ పిటిషనర్లు, భూసేకరణ చట్టము, 1894 (సంక్షిప్తంగా, 'చట్టము, 1894') క్రింద చేపట్టిన భూసేకరణ ప్రక్రియ కూడా చెల్లదని అనేక కారణాలు చూపుతూ, హై కోర్టు ముందు సవాలు చేయటం జరిగింది. 2) రెండవ రకం అప్పీళ్లలో, కేవలం భూసేకరణ చట్టం, 2013 లోని సెక్షన్ 24(2) క్రింద, భూసేకరణ ప్రక్రియ రద్దు అయినట్లుగా ప్రకటన చేయాలని కోరుతూ, 1894 చట్టం క్రింద ఎటువంటి కారణాలు చూపుతూ సవాలు చేయలేదు.

సివిల్ అప్పీల్ నెంబర్లు 2052/2023,2108/2023,2111/2023,2097/2023,
2144/2023, 2146/2023, 2145/2023, 2129/2023, 2153/2023,
2062/2023, 2063/2023, 2071/2023, 2084/2023, 2085/2023,
2086/2023, 2090/2023, 2088/2023, 2148/2023, 2147/2023,
2056/2023, 2059/2023, 2058/2023, 2068/2023, 2073/2023,
2078/2023, 2079/2023, 2065/2023, 2067/2023, 2072/2023,
2077/2023, 2082/2023, 2053/2023, 2055/2023, 2064/2023,
2070/2023, 2057/2023, 2083/2023, 2106/2023, 2094/2023,
2095/2023, 2089/2023, 2092/2023, 2093/2023, 2087/2023,
2091/2023, 2109/2023, 2110/2023, 2054/2023, 2060/2023,
2074/2023, 2061/2023, 2080/2023, 2081/2023, 2066/2023,
2075/2023, 2076/2023, 2096/2023, 2069/2023, 21072083/,
2126/2023, 2140/2023, 2152/2023, 2130/2023, 2131/2023,
2133/2023, 2134/2023, 2132/2023, 2098-2105/2023,
2150/2023, 2138/2023, 2143/2023, 2119/2023, 2141/2023,
2122/2023, 2114-2117/2023, 2113/2023, 2121/2023,
2157/2023, 2120/2023 మరియు 2149/2023 (మొత్తం 80 కేసులు)

3. ఈ అప్పీళ్లన్నింటిలో లేవనెత్తిన సమస్య మొదటి వర్గానికి చెందినది. అంటే, 1894 చట్టముననుసరించి చేపట్టిన భూసేకరణ / భూసేకరణ ప్రక్రియను అసలు రిట్ పిటిషనర్లు హై కోర్టు నందు సవాలు చేశారు. ఈ అప్పీళ్లు అన్నీ కూడా 2013 చట్టము అమలు లోకి రాక పూర్వమే దాఖలు చేయడం జరిగింది. కానీ, సవరణ పిటిషన్లు దాఖలు చేసి, భూసేకరణ ప్రక్రియలో భూమిని స్వాధీనం చేసుకోలేదని మరియు పరిహారం చెల్లించలేదని / జమ చేయలేదని అనే కారణాలు చూపుతూ, 2013 చట్టములోని సెక్షన్ 24(2) క్రింద, అట్టి భూసేకరణ ప్రక్రియ రద్దు అయినదిగా ప్రకటన చేయాలని కోరడమైనది. ఏకారణమైతే చూపుతూ, సేకరణ ప్రక్రియను 1894 చట్టం క్రింద సవాలు చేసినారో, అట్టి కారణంపై తీర్పు వెలువరించకుండా, కేవలం, ఈ కోర్టు **(2014) 3 ఎస్.సి.సి 183** లో నివేదించిన **పూణే మునిసిపల్ కార్పొరేషన్ వర్సెస్ హరక్చంద్ మిసిరిమల్ సోలంకి** కేసులో వెలువరించిన తీర్పుననుసరించి, హై కోర్టు రిట్ పిటిషన్లలో చేసిన విన్నపాన్ని ఈ కేసులలో చూపుతూ, భూసేకరణ ప్రక్రియ 2013 చట్టం లోని సెక్షన్ 24(2) క్రింద రద్దు అయినట్లు ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.

సివిల్ అప్పీల్ నెంబర్లు 2135-2136/2023, 2142/2023, 2139/2023, 2128/2023, 2127/2023, 2155/2023, 2156/2023, 2154/2023, 2151/2023, 2137/2023, 2118/2023, 2124/2023, 2123/2023, 2125/2023 మరియు 2112/2023 (మొత్తం 15 కేసులు)

4. ఈ అప్పీళ్ల లో లేవనెత్తిన సమస్య రెండో రకానికి చెందినది. అంటే, కేవలం 2013 చట్టంలోని సెక్షన్ 24(2) క్రింద, హై కోర్టులో ఉపశమనం కోరడం జరిగింది. అందువలన, ఈ కోర్టు "**పూణే మునిసిపల్ కార్పొరేషన్**" కేసులో వెలువరించిన తీర్పుపై ఆధారపడి, హై కోర్టు రిట్ పిటిషన్లలో చేసిన విన్నపాన్ని ఆమోదించింది. పర్యవసా నంగా, ఈ కేసులలోని భూమికి సంభందించిన భూసేకరణ ప్రక్రియ, 2013 చట్టం లోని సెక్షన్ 24(2) క్రింద రద్దు అయినట్లు ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.

5. ఈ కేసులకు సంబందించినంత వరకు, ఈ కోర్టు యొక్క రాజ్యాంగ ధర్మాసనం **(2020) 8 ఎస్.సి.సి 129** లో నివేదించిన"***ఇండోర్ డెవలప్మెంట్ అథారిటి వర్సస్ మనోహర్లాల్ మరియు ఇతరులు ఎట్సెట్రా...***" కేసులో వెలువరించిన తీర్పుపై ఆధారపడి, 2013 చట్టం అమలులోకి వచ్చాక దాఖలు చేసిన రిట్ పిటిషన్లలో, కేవలం భూసేకరణ పక్రియ రద్దు అయినట్లుగా పరిగణించాలని ఉపశమనం కోరినందున, హై కోర్టు ఇచ్చిన ఆక్షేపిత తీర్పులు మరియు ఉత్తర్వులు, ఆ మేరకు చెల్లవు.

కొన్ని ఇతర కేసులలో, అసలు రిట్ పిటిషనర్ల తరుపున హాజరైన న్యాయవాదులు, ఆయా కేసులలో భౌతికంగా భూమిని స్వాధీనం చేసుకున్నట్లుగా నివేదికను సమర్పించనందున, అది వాస్తవంగా భూమిని స్వాధీనం చేసుకోలేదని తెలియ చేస్తుందని వాదించారు. కానీ,

కొనుగోలుదారు / లబ్ధిదారు తీసుకున్న నిర్దిష్ట వైఖరి మరియు ***ఇండోర్ డెవలప్మెంట్ అథారిటి*** కేసులో, ఈ కోర్టు తీర్పు ద్వారా వెలువరించిన చట్ట వివరణననుసరించి, వారి వాదనను అంగీకరించడం లేదు.

6. ఇంకా, రిట్ పిటిషన్ సి.డబ్ల్యు.పి. నెం. 4015/2006 మరియు ఇతర అనుబంధ రిట్ పిటీషన్లలోని అసలు రిట్ పిటిషనర్ల తరుపున హాజరైన న్యాయవాదులు, ఈ కోర్టు వెలువరించిన ***ఇండోర్ డెవలప్మెంట్ ఆధారిటి*** కేసులోని చట్ట వివరణను పరిగణలోకి తీసుకోమని న్యాయంగా అంగీకరించి నందున, 2013 చట్టం లోని సెక్షన్ 24(2) క్రింద, హై కోర్టు ఇచ్చిన ఆక్షేపిత తీర్పులు మరియు ఉత్తర్వులు చెల్లవు. అయినప్పటికీ, ఇతర కారణాలు చూపుతూ, భూసేకరణ / భూసేకరణ ప్రక్రియను 1894 చట్టం క్రింద సవాలు చేసినప్పటికీ, దానిని పరిగణలోకి తీసుకోకుండా, హై కోర్టు కేవలం 2013 చట్టంలోని సెక్షన్ 24(2) ననుసరించి మాత్రమే రిట్ పిటిషన్లను పరిష్కరించినందున, ఈ కేసులన్నింటిలో పేర్కొన్న ఇతర కారణాలను కూడా పరిగణలోకి తీసుకొని, తీర్పు వెలువరించడానికి వీలుగా, వీటిని తిరిగి హై కోర్టుకు పంపవలసిన అవసరం ఉన్నది. అంటే, ఇతర కారణాలను చూపుతూ, 1894 చట్టం క్రింద సవాలు చేసిన రిట్ పిటీషన్లన్నింటినీ, పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా, హర్యాన రాష్ట్రం మరియు హెచ్ఎస్ఐఐడిసి తరపున సమర్పించిన వాదనను పరిగణలోకి తీసుకుంటే, ఒకవేళ భూ యజమానులు / రిట్ పిటీషనర్ల నుంచి భూమిని స్వాధీనం చేసుకొని,

నష్టపరిహారం చెల్లించడం / జమచేయడం కానీ జరిగితే, అట్టి సేకరణ / సేకరణ ప్రక్రియను 1894 చట్టం క్రింద రద్దు చేసి పక్కన పెట్టవలసిన అవసరం లేదు. ఏది ఏమైనా, ఇతర కారణాలను చూపిస్తూ, భూ సేకరణ ప్రక్రియను 1894 చట్టం క్రింద సవాలు చేసినందున, హై కోర్టు ఈ అంశంను పరిగణలోకి తీసుకొని, కేసును విచారించవలసి ఉంటుంది.

7. పైన పేర్కొన్న కారణాలను దృష్టిలో ఉంచుకొని, సి.డబ్ల్యు.పి.నెం. 4015/2016 మరియు ఇతర అనుబంధ రిట్ పిటీషన్లలో కోరిన ఉపశమనమును కల్పిస్తూ, చండీఘడ్ లోని పంజాబ్ మరియు హర్యానా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆక్షేపిత తీర్పులు మరియు ఉత్వర్వులు చెల్లవని తెలియచేస్తూ, ఈ తీర్పులోని 3 వ పేరా ప్రకారం, అన్ని సివిల్ అప్పీళ్ళను అనుమతిస్తున్నాము. 2013 చట్టంలోని సెక్షన్ 24(2) క్రింద, ప్రశ్నార్థకమైన భూములకు సంభందించిన సేకరణ కాలపరిమితి తీరడంతో వ్యర్థం అయినదిగా ప్రకటిస్తూ, హై కోర్టు ఇచ్చిన తీర్పులు మరియు ఉత్తర్వులు, ఈ తీర్పుద్వారా ప్రక్కన పెడుతున్నాము / రద్దు చేస్తున్నాము. ఏది ఏమైనా, కేవలం 2013 చట్టంలోని సెక్షన్ 24(2) ప్రకారం కాకుండా, సంబంధిత కేసులను పునఃవిచారణ జరపడానికి మరియు పిటీష్నర్లు లేవనెత్తిన అన్ని కారణాలను పరిగణలోకి తీసుకొని, ఇరుపక్షాల వాదనలను విని, చట్ట ప్రకారం పరిష్కరించడానికి వీలుగా, వీటిని తిరిగి హైకోర్టుకి పంపిస్తున్నాము. ఈ ఉత్తర్వులు అందిన తేది నుండి, తొమ్మిది నెలల వ్యవధిలో, తిరిగి పంపిస్తున్న ఈ రిట్ పిటిషన్లను వీలైనంత తొందరగా మరియు ప్రాధాన్యంగా పరిష్కరించాలని, మేము హై

కోర్టును అభ్యర్థిస్తున్నాము. సంబంధిత కక్షిదారులకు అందుబాటులో ఉన్న అన్ని వాదనలు హై కోర్టు పరిగణలోకి తీసుకోవడానికి వీలుగా మరియు చట్టానికి అనుగుణముగా పరిష్కరించడానికి వీలుగా, అవకాశం కల్పిస్తున్నాము.

8. ఈ తీర్పులోని 4వ పేరాలో పేర్కొన్న సివిల్ అప్పీళ్లకు సంబంధించినంతవరకు, ఈ అప్పీళ్లన్నింటినీ అనుమతిస్తున్నాము. 2013 చట్టంలోని సెక్షన్ 24(2) క్రింద ప్రశ్నార్థకమైన భూములకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ రద్దు అయినదని ప్రకటిస్తూ, హైకోర్టు ఇచ్చిన ఆక్షేపిత తీర్పులు మరియు ఉత్తర్వులు, దీని ద్వారా ప్రక్కన పెడుతున్నాము మరియు రద్దు చేస్తున్నాము. హైకోర్టు గమనించినట్లు మరియు తీర్పులో పేర్కొన్నట్లు, ఆ కేసులలో కూడా, సేకరణ లోపం ఉన్నట్లు పరిగణించబడదు.

9 . ప్రస్తుత అప్పీళ్లు, పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం, పరిష్కరించబడ్డాయి.

న్యూ ఢిల్లీ

[ఎం. ఆర్. షా] న్యాయమూర్తి

ఏప్రిల్ 11, 2023.

[సి. టి. రవికుమార్] న్యాయమూర్తి